క్లుప్తంగా

ఆరోగ్య పరీక్షలతో తల్లిబిడ్డ క్షేమం

పీలేరు రూరల్ : ప్రతి తల్లి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని డాక్టర్ చంద్రశేఖర్‌నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని ముడుపులవేములలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ కాలంలో 10 నుంచి 12 కేజీలు బరువు పెరగాలన్నారు. మంచి జీవనశైలి, బలాన్నిచ్చే ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈ కొండయ్య, ఏఎన్‌ఎం వసుంధర, సీహెచ్‌వో నాగమత్యం, ధరణి పాల్గొన్నారు.

ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభం



ఆర్‌ఓ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి

కేవీపల్లె : మండలంలోని తిమ్మాపురం పంచాయతీ చిన్నకమ్మపల్లెలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్‌వో ప్లాంట్‌ను సోమవారం పీలేరు, కేవీపల్లె మండలాల వైఎస్సార్‌సీపీ ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో పయనిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కారపాకుల భాస్కర్‌నాయుడు, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రదీప్ రెడ్డి, ముద్దుకృష్ణ, మంజునాథ, రెడ్డిశేఖర్, నాగేశ్వర, రమణ, గణేష్, ఆనంద్, రెడ్డెప్ప నాయుడు పాల్గొన్నారు.

విద్యార్థికి ల్యాప్‌ట్యాప్ అందజేత

మదనపల్లె సిటీ : ఇంజినీరింగ్ విద్యార్థి నందకుమార్‌కు స్థానిక వెలుగు ప్రత్యేక పాఠశాల నిర్వాహకులు ల్యాప్‌టాప్‌ను ఉచితంగా అందజేశారు. బి.కొత్తకోట మండలం బండారువారిపల్లె పంచాయతీ పెద్దపల్లిలో నివాసమున్న వ్యవసాయ కూలీలు శ్రీనివాసులు, సుమతిల కుమారుడు నందకుమార్ తిరుపతి మోహన్ బాబు ఇంజనీరింగ్ కాలేజీలో బిటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఇతని ప్రతిభను గుర్తించి వెలుగు నిర్వాహకులు ల్యాప్‌టాప్‌ను అందజేశారు. వెలుగు కార్యదర్శి ఉదయమోహన్‌రెడ్డి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఈవోపీఆర్‌డీగా దిలీప్ కుమార్

రామసముద్రం : రామసముద్రం మండలం ఈవోపీఆర్‌డిగా దిలీప్‌కుమార్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఈవోపీఆర్‌డి సుధాకర్ రెడ్డిని వాయల్పాడు ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా వెళ్లారు. దీంతో తంబళ్లపల్లెలో పని చేస్తున్న ఈవోపీఆర్‌డి దిలీప్‌కుమార్‌కు రామసముద్రం ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

వాల్మీకిపురం : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని సీడీపీఓ భారతి అన్నారు. సోమవారం మండలంలోని పునుగుపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థికంగా మహిళలు ఎప్పుడైతే స్వావలంబన సాధిస్తారో అప్పుడు అన్ని రంగాల్లో సాధికారత సాధించినట్లేనన్నారు. కార్యక్రమంలో లక్ష్మనరసమ్మ, రోహిణి, భానుమతి, భారతి తదితరులు పాల్గొన్నారు.

నేడు గడప గడపకూ మన ప్రభుత్వం

ములకలచెరువు: గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి మండలంలోని చౌడసముద్రం పంచాయతీకి హాజరవుతారని ఎంపీపీ సాయిలీలా పేర్కొన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

దరఖాస్తు చేసుకోండి

తంబళ్లపల్లె : స్థానిక ఏపీ మోడల్ స్కూల్‌లో 2024–25 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ హేమంత్‌కుమార్‌ద సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి పూర్తి చేసిన ఓసీ, బీసీ విద్యార్థులు రూ.150లు, ఎస్సీ, ఎస్టీ రూ.75ల ప్రవేశ రూసుం చెల్లించాలన్నారు. ఈ నెల 31వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి ఏప్రిల్ 21వ తేదీ ప్రవేశపరీక్ష నిర్వహించి ప్రతిభ, రిజర్వేషన్ ప్రాతిపదికన సీట్లు కేటాయించనున్నట్లు తెలిపారు.

సీడీపీఓ సుజాతకు సన్మానం

మదనపల్లె : అన్నమయ్యజిల్లా స్థాయిలో ఉత్తమ సీడీపీఓగా అవార్డు అందుకున్న మదనపల్లె ఐసీడీయస్ ప్రాజెక్ట్ అధికారిణి సుజాత, సూపర్‌వైజర్ చంద్రకాంతను సిబ్బంది ఘనంగా సన్మానించారు. సోమవారం ఐసీడీయస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీడీపీఓ, సూపర్‌వైజర్‌కు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

జూదరుల అరెస్టు

రామసముద్రం: పేకాట ఆడుతున్న ఐదుగురిని సోమవారం అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ చంద్రశేఖర్ తెలిపారు. మండలంలోని కాప్పల్లె పంచాయతీ గజ్జలవారిపల్లె చింతతోపులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో సిబ్బందితో వెళ్లి పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించామన్నారు. అందులో ఐదుగురిని అదుపులోకి తీసుకుని రూ.7570 నగదు సీజ్ చేశామన్నారు.

వరాల వసంతం.. రంజాన్

- కనిపించిన నెలవంక
- నేటి నుంచి ఉపవాసదీక్షలు ప్రారంభం
- మసీదుల వద్ద ఆధ్యాత్మిక శోభ
- సహరీ, ఇఫ్తార్, తరావీలకు ప్రత్యేక ఏర్పాట్లు



మదనపల్లె సిటీ: ముస్లింలకు సకల శుభాలూ కలిగించే పవిత్ర రంజాన్ మాసం సోమవారం నెలవంక దర్శనంతో ప్రారంభం కానుంది. మంగళవారం నుంచి ఉపవాసదీక్షలు చేపట్టేందుకు ముస్లింలు సమయాత్తమవుతున్నారు. జిల్లాలో ముస్లింలు అధికంగా ఉండే మదనపల్లె,రాయచోటి, పీలేరు,రాజంపేట, రైల్వేకోడూరు, వాల్మీకిపురం, తంబళ్లపల్లె, బి.కొత్తకోట, కురబలకోట, కలికిరి, కలకడ తదితర ప్రాంతాల్లో రమజాన్ సందడి మొదలైంది. ఇస్లాం ముఖ్యంగా ఐదు సూత్రాలను ప్రబోధిస్తుంది. మొదటిది కల్మా (దేవుడు ఒక్కడేనని, హజరత్‌మహ్మద్ దైవ ప్రవక్తని విశ్వసించడం), రెండవది నమాజ్ (రోజూ వారి ఐదు పూటల ప్రార్థనలు), మూడవది రోజా (రమజాన్ మాసంలో చేపట్టే 30 రోజుల ఉపవాసదీక్షలు), నాల్గవది జకాత్ (రమజాన్ మాసంలో చేపట్టే ధాన,ధర్మాలు), ఐదవది హజ్ (పవిత్ర మక్కా,మదీనా పుణ్యక్షేత్రాల దర్శనం). ఇందులో మూడవ, నాల్గవ సూత్రాలైన ఉపవాస దీక్షలు, జకాత్‌లను ఈ మాసంలోనే ఆచరించాల్సి రావడంతో ముస్లింలు ఈ మాసానికి అత్యంత విశిష్టత కలిగిన మాసంగా పరిగణించి ప్రార్థనలు చేస్తారు.

సౌభ్రాతృత్వం పెంపొందించే దీక్షలు

పవిత్ర రమజాన్ మాసంలో చేపట్టే ఉపవాసదీక్షలతో సమానత్వం, సౌభ్రాతృత్వం వెల్లివిరిస్తుంది. ఉపవాసదీక్షలు విరమించే సమయంలో చేపట్టే ఇఫ్తార్‌లు ఐక్యతకు చిహ్నం. పేదల ఆకలి బాధ తెలుసుకుని వారిని చేయూతనివ్వాలన్నదే ఉపవాసదీక్షల ప్రధాన లక్ష్యం.

భక్తిని పెంపొందించే ప్రత్యేక తరావీ నమాజులు

రమజాన్ మాసంలో ముస్లింలు రోజువారీ ఆచరించే ఐదు పూటల నమాజులతో పాటు ప్రత్యేక తరావీ ప్రార్థనలు కూడా చేస్తారు. రాత్రి ఇషా నమాజ్ అనంతరం 8 గంటల నుంచి 10 గంటల వరకు ఈ ప్రార్థనలు చేస్తారు. ఇందులో దివ్య ఖురాన్‌లోని 30 భాగాల నుంచి రోజు ఒక్కో భాగాన్ని పఠిస్తారు. ముస్లింల పవిత్ర గ్రంథమైన దివ్య ఖురాన్ అవతరించిన మాసం రమజాన్. ఈ మాసంలో 27వ రాత్రి ఈ దివ్యగ్రంథం దివి నుంచి భువిపైకి అవతరించిందని దివ్య ఖురాన్ చెబుతోంది.

పేదల హక్కు జకాత్

రమజాన్ మాసంలో ప్రతి ముస్లిం తన స్థిర, చరాస్థుల విలువను లెక్కించి అందులో 2.5 శాతం పేదలకు దానం చేయాలి. దీన్నే జకాత్ అంటారు. జకాత్ విధిగా చెల్లించాలి. లేనిచో రంజాన్ మాసంలో చేపట్టిన ఉపవాసదీక్షలు, ప్రార్థనలకు సార్థకత ఉండదు. జకాత్ పేదల హక్కు. పేదరికం లేని సమాజ నిర్మాణమే జకాత్ ఆశయం.

ఇబాదత్‌తో పుణ్యఫలం



రంజాన్ మాసం అత్యంత పవిత్రమైనది. ఈనెల మొత్తం ఇబాదత్‌తో (దైవ ప్రార్థన) గడపాలి. దాన,ధర్మాలు చేయాలి. ఉపవాసదీక్షలు తప్పకుండా పాటించాలి. తద్వారా పుణ్యఫలం , అల్లాహ్ కృప పొందవచ్చు. రంజాన్ చివరి పది రోజుల్లో ఐదు తాఖ్‌రాత్‌లు వస్తాయి. అన్ని రాత్రులూ ఇబాదత్ బాగా చేయాలి. దువా చేయాలి. లైలతుల్ ఖదర్ రాత్రి చేసే ఇబాదత్ వెయ్యి రాత్రుల కంటే అధికంగా ఉంటుంది. ఈ రాత్రి దైవారాధనతో గడిపితే అత్యధిక పుణ్యఫలం సిద్ధిస్తుంది.

–హాఫీజ్ ఇక్బాల్ సాహెబ్, ప్రభుత్వ సర్‌ఖాజీ, మదనపల్లె

సహరీ, ఇఫ్తార్‌లు ప్రారంభమిక..

రంజాన్ పవిత్ర మాసం నెలవంక సోమవారం సాయంత్రం కనిపించింది. ముస్లిం సోదరులు మంగళవారం నుంచి ఉపవాసదీక్షలు ప్రారంభిస్తారు. ఇందులో భాగంగా సహరీ, ఇఫ్తార్,ప్రత్యేక తరావీ ప్రార్థనలకు ఏర్పాట్లు చేశారు. అంతకు ముందు సోమవారం సాయంత్రం ముస్లిం సోదరులు మసీదుల వద్దకు చేరుకున్నారు. నెలవంక దర్శనం కోసం ఎదురు చూశారు. నెలవంక దర్శనంతో ఒకరినొకరు అలింగనం చేసుకుని మాహే సయ్యాం ముబారక్ హో..మాహే ముఖద్దస్ రంజాన్ ముబారక్ హో.. అంటూ రంజాన్ నెల ఆరంభ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మదనపల్లె పట్టణంలోని మసీదుల వద్ద సహరీ, ఇఫ్తార్,తరావీ ప్రార్థనలకు ఏర్పాట్లు చేశారు. ప్రధాన కూడళ్లలో ఉపవాసదీక్షలు విరమణ చేయు సందర్భంగా ఉపయోగించే ఖర్జూరపండ్ల దుకాణాలు, ఇరానీటీ, హలీమ్,హారీస్ కేంద్రాలు వెలిశాయి. మసీదుల వద్ద ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ప్రధాన మసీదులలో ఉపవాసదీక్షలో భాగంగా చేయు సహరీ ఉచితంగా పంపిణీ చేయుటకు ఏర్పాట్లు చేశారు.



నేడు ఎంపీ మిథున్‌రెడ్డి పర్యటన

మదనపల్లె/రామసముద్రం : వైఎస్సార్ సీపీ లోక్‌సభ పక్షనేత, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి మంగళవారం మదనపల్లె పట్టణం, రామసముద్రం మండలంలో పర్యటించనున్నట్లు నియోజకవర్గ సమన్వయ కర్త నిసార్‌అహ్మద్ తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పట్టణంలోని జెడ్పీహైస్కూల్‌లో ఉదయం 10 గంటలకు, రామసముద్రంలో మధ్యాహ్నం జరిగే నాలుగో విడత వైఎస్సార్ చేయూత పథకం పంపిణీకి ఎంపీ మిథున్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు. 45 నుంచి 60 ఏళ్ల మధ్య ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ మహిళలకు వైఎస్సార్ చేయూత పథకం కింద ఏటా రూ.18,750 చొప్పున నాలుగేళ్లలో రూ.75వేలు సాయం అందించి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల హామీని నెరవేర్చారన్నారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడమే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ముందుకెళుతోందన్నారు. నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న వైఎస్సార్ చేయూత నిధుల పంపిణీ కార్యక్రమానికి పెద్దసంఖ్యలో అక్కచెల్లెమ్మలు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

మెరుగైన వైద్యసేవలు అందించాలి



మాట్లాడుతున్న మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్య

తంబళ్లపల్లె: స్థానిక వైద్యవిధానపరిషత్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు సకాలంలో మెరుగైన వైద్యసేవలు అందిస్తూ పనితీరు మెరుగుపరుచుకోవాలని మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్య తెలిపారు. సోమవారం ఆసుపత్రిలో సమీక్ష సమావేశం జరిగింది. అన్ని విభాగాల వైద్యులు, సిబ్బంది పనితీరు , రెండు నెలల నుండి ఆయా విభాగాల ప్రగతి, సంబంధిత సమాచారాన్ని ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ అభిశిత్ కిషోర్ ఆదేశాల మేరకు సకాలంలో వైద్యసేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు. త్వరలో నూతన ఆసుపత్రి భవనం ప్రారంభమైతే అన్ని విభాగాల నుండి వైద్యసేవలు అందించాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో డాక్టర్లు విక్రాంత్ రెడ్డి, రిచర్డ్, అమరసింహారాజు, తేజశ్వి, అన్ని విభాగాల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కలసికట్టుగా పని చేద్దాం.. పార్టీని గెలిపిద్దాం

పీలేరు : త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కలసికట్టుగా పని చేసి వైఎస్సార్‌సీపీని గెలిపిద్దామని పీలేరు, కేవీపల్లె మండలాల పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని అజంతామిట్టన వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ గెలుపుకు ప్రతి ఓటు కీలకమని తెలిపారు.ఎన్నికల్లో బూత్‌కన్వీనర్ల పాత్ర కీలమని చెప్పారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో మన పార్టీకి ఓటింగ్ శాతం పెంచాలని సూచించారు. రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. జి.వి. రాకేష్‌రెడ్డి, సర్పంచ్ జీనత్‌షఫీ, పార్టీ మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్ రెడ్డి, హబీబ్‌బాషా, మహితాఆనంద్, చలపతి, నరసింహారెడ్డి, నాగరాజమ్మ, సపూరా పాల్గొన్నారు.

అక్క చెల్లెమ్మలకు అండగా జగనన్న

- వైయస్సార్ చేయూత మెగా చెక్ అందజేత
- జగనన్నను మరోసారి ఆశీర్వదించి ప్రతిపక్షాలకు బుద్ధి చెప్పాలి
- మదనపల్లి వైఎస్సార్ సీపీ సమన్వయకర్త నిసార్ అహ్మద్



వైఎస్సార్ చేయూత మెగా చెక్కును అందజేస్తున్న నిసార్ అహ్మద్

నిమ్మనపల్లె : అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అక్కచెల్లెమ్మలకు ముఖ్యమంత్రి జగనన్న అండగా నిలిచారని మదనపల్లె నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త నిసార్ అహ్మద్ అన్నారు. సోమవారం నిమ్మనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (తెలుగు) మైదానంలో నిర్వహించిన వైయస్సార్ చేయూత నాలుగవ విడత నిధుల పంపిణీ, జగనన్న ఇంటి బదలాయింపు ఆస్తి పత్రాల పంపిణీ, కార్యక్రమానికి పుంగనూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకులు, మదనపల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జింకా వెంకటాచలపతి ఎంపీపీ నరసింహులు, కలసి హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలన్న సంకల్పంతో, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడాలని వైఎస్సార్ ఆసరా, 45–60 మధ్య వయసు ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలకు వైయస్సార్ చేయూత ద్వారా లబ్ధి చేకూరుస్తూ భరోసా కల్పిస్తున్నారన్నారు. అన్ని పదవులలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. పేదల పిల్లలు చదువుకునేలా ప్రోత్సహిస్తూ ప్రతి తల్లికి అమ్మఒడి ద్వారా మేలు చేస్తున్నారన్నారు. సార్వత్రిక ఎన్నికలు రానున్న నేపథ్యంలో ప్రతిపక్షాలన్నీ జట్టు కట్టి కూటమిగా ఏర్పడి, అబద్ధాల ముసుగులు తొడుక్కుని ప్రతి గడప తొక్కుతారన్నారు. అలాంటి వారికి తగిన బుద్ధి చెబుతూ, వైయస్సార్సీపీ ప్రభుత్వంలో మేలు జరిగిన ప్రతి ఒక్కరూ జగన్మోహన్ రెడ్డికి అండగా నిలిచి, మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తానని మోసం చేశారన్నారు. మండలంలోని 2276 మంది సభ్యులకు రూ.4,26,75,000 కోట్ల నగదు వారి వ్యక్తిగత కాంతాలకు జమ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ సదాశివ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు రెడ్డి శేఖర్ రెడ్డి, కొమ్మేపల్లి శ్రీనివాసులు రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రఘునాథరెడ్డి , టెలికం సభ్యులు నూర్ మొహిద్దిన్ ఖాన్, వైస్ ఎంపీపీలు జయప్రకాశ్ రెడ్డి, సుజాత, తహసీల్దార్ బాలాజీ రాజు, ఎంపీడీఓ మైథిలి, ఏపీఎం రజనీకుమారి, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

వాల్మీకిపురం : జగనన్న పాలనలో పార్టీలకతీతంగా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయి. మరోమారు ముఖ్యమంత్రిగా వైఎస్ జగనన్నను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తనయుడు చింతల సాయిక్రిష్ణారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని తోటవీధి, బ్రాహ్మణవీధిలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమం కోరుతూ పథకాలను అమలు చేస్తున్నారని, కానీ గతంలో టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల ద్వారా కేవలం టీడీపీ నాయకులే దోచుకుని పంచుకున్నారని చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం ప్రజలందరికీ ఆర్హతే ప్రామాణికంగా అందజేస్తున్నామని చెప్పారు. బీసీలకు అమలు చేసిన నవరత్నాల పథకాలతో బెంబేలెత్తిన చంద్రబాబు బీసీ డిక్లరేషన్ అంటూ మాయ మాటలతో మళ్లీ మనముందుకు వస్తున్నాడని, ఆ మాటలు నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో చింతల శివానంద రెడ్డి, నీళ్ల భాస్కర్, శ్రీధర్‌రాయల్, రవి, రఘు, సాగుబడి ఆనంద రెడ్డి, సుధాకర, నవీన్, కిరణ్, షాహెద్, బబ్లూ, ప్రవీణ్, సత్తిరెడ్డి, ముబారక్ పాల్గొన్నారు.

‘జగనన్నకు చెబుదాం’ అర్జీల పరిష్కారానికి కృషి



ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి

మదనపల్లె : జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పట్టణంలోని సమస్యలపై ప్రజలు సమర్పించిన అర్జీల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి తెలిపారు. సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అమ్మచెరువుమిట్ట ఏసీ గోడౌన్ వద్ద పైప్‌లైన్ మార్చడంతో నీళ్లు రావడం లేదని స్థానికులు ఫిర్యాదుచేశారు. నెహ్రూనగర్‌లో మూడురోజులకు ఒకసారి నీటిసరఫరా చేస్తున్నారని, అవసరాలకు సరిపడా వదలడం లేదని మహిళలు అర్జీ సమర్పించారు. విజయనగర్ కాలనీలో మౌలికవసతులు కల్పించాలని, రోడ్లు, వీధిదీపాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని అర్జీ సమర్పించారు. ప్రజల ఫిర్యాదులను సంబంధిత అధికారులకు అందించి, తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. కార్యక్రమంలో డీఈ శ్రావణి, ఏఈ స్నేహప్రియ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల బాండ్ల వివరాలు ఎస్‌బీఐ ప్రకటించాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు



ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

మదనపల్లె : సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎలక్టోరల్ బాండ్ల వివరాలను స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు తక్షణమే వెల్లడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం ఎలక్టోరల్ బాండ్ల వివరాలు వెల్లడించకుండా కుట్రచేస్తున్న మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ఎస్‌బీఐ వైఖరిని నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో మదనపల్లె ఎస్‌బీఐ మెయిన్‌బ్రాంచ్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని, ఆ సమాచారం అందజేయాలని దేశ అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టు ఆదేశించిందన్నారు. ఎలక్టోరల్ బాండ్లను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు హరిశర్మ, షాహీన, ఉషారాణి, వెంకటలక్ష్మి, కుమారి పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యంతోనే సుపరిపాలన

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



పీలేరు: గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు : గ్రామ స్వరాజ్యంతోనే సుపరిపాలన సాధ్యమని నమ్మి ప్రజల వద్దకు పాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేరువ చేశారని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బోడుమల్లువారిపల్లెలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం భవనం, ఆర్‌వో ప్లాంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన తీసుకురావడం లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థ, గ్రామ వలంటీర్ల వ్యవస్థ తీసుకొచ్చినట్లు తెలిపారు. అందులో భాగంగా ప్రతి గ్రామంలో కొత్తగా గ్రామ సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు తమ సమస్యలై ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేసే పనిలేకుండా గ్రామ సచివాలయం ద్వారా ప్రభుత్వ సేవలు సులభతరంగా అందుతున్నట్లు తెలిపారు. జగనన్న అందిస్తున్న ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు యదావిధిగా కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీని ఆదరించాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ చంద్రబాబు ప్రజలను మభ్యపెట్టేందుకు మరోసారి మాయమాటలు చెబుతున్నారని తెలిపారు. ప్రజలెవరూ చంద్రబాబు మాటలు నమ్మిమోసపోరాదని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీలేరు, కేవీపల్లె మండలాల పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, జి.వి. రాకేష్‌రెడ్డి, జేసీఎస్ కోఆర్డినేటర్ నరసింహారెడ్డి, సర్పంచ్ బి.సి. జయలక్ష్మీదేవి, జ్ఞానశేఖర్‌రెడ్డి, షఫీ, శ్రీనివాసులురెడ్డి, సతీష్‌రెడ్డి, హుమయూన్ వెంకటరమణ, శీను, వేణుగోపాల్‌రెడ్డి, ఆనంద్ పాల్గొన్నారు.

గ్రామ పరిపాలనకు ఆద్యుడు సీఎం

గుర్రంకొండ : రాష్ట్రంలో తొలిసారిగా గ్రామ పరిపాలనతో అధికారం ప్రజల చెంతకు చేర్చిన ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని శెట్టివారిపల్లె, అమిలేపల్లె గ్రామాల్లో రూ. 2 కోట్లతో నూతనంగా నిర్మించిన సచివాలయ, ఆర్బీకే, విలేజ్ క్లీనిక్ భవనాలకు ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఏని పనికావాలన్నా గ్రామీణ ప్రాంతాల ప్రజలు సుదూరంలో ఉన్న మండల కేంద్రాలకు వచ్చేవారన్నారు. గ్రామాల్లో నూతనంగా నిర్మించిన భవనాలను చూసి ప్రతిపక్షాలకు నోరు పెగలడం లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరముందన్నారు. కార్యక్రమంలో ఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, జెడ్పీటీసీలు సమ్రీన్‌ముక్తియార్, ఉదయ్‌కుమార్, మండల ఆర్బీకే చైర్మన్ జయచంద్రారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నక్కాచంద్రశేఖర్, మండల సచివాలయల కన్వీనర్ నాగేంద్ర, మండల ప్రత్యేక అహ్వానితులు కందుల గుణశేఖర్, అప్పల్ల, ఎల్వీ రమణ, తరిగొండ ప్రకాష్‌రెడ్డి సింగిల్‌విండో డైరెక్టర్లు నీళ్లశ్రీనివాసులు, రెడ్డికుమార్, మాజీ ఎంపీపీ జమీర్, సర్పంచ్‌లు విశ్వనాథ్, యల్లారెడ్డి, జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఖాజీగా మాలిక్

కురబలకోట : కురబలకోట జామియా మసీదు హజరత్ నాగూర్ మాలిక్ పెద్ద మండ్యం, తంబళ్లపల్లె, కురబలకోట మండలాల ప్రభుత్వ ఖాజీగా నియమితులయ్యారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తరపున ముస్లింల వివాహాలు జరపడం, వివాహ సర్టిఫికెట్ మంజూరు, ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామాల్లో పోలీసుల తనిఖీ

ములకలచెరువు : పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం సీఐ తమ్మిశెట్టి మధు, ఎస్‌ఐ తిప్పేస్వామి సిబ్బందితో కలసి మండలంలోని కనికల, గుత్తావారిపల్లి తండాల్లో పోలీసులు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లోని ఇళ్లను తనిఖీ చేశారు. అనంతరం చౌడసముద్రంలో పోలీస్ కవాతు నిర్వహించారు.

మండల సాధారణ సమావేశం

రామసముద్రం: మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ కుసుమకుమారి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజల వద్దకే ప్రభుత్వం వెళ్లి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతోందన్నారు. రైతులకు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు సకాలంలో అందించాలని , విద్యాశాఖలో నాడు–నేడులో ఉన్న స్కూల్స్‌ను పూర్తి చేయాలని , చెంబకూరు, ఆర్.నడింపల్లిల మీదుగా బస్సు సౌకర్యం కల్పించాలని ఆయా శాఖల అధికారులకు తెలియజేశారు. సింగిల్‌విండో అధ్యక్షుడు కేశవరెడ్డి , వైస్ ఎంపీపీ రమణారెడ్డి మాట్లాడారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి



విద్యార్థికి ట్యాబ్ అందజేస్తున్న సీఐ యువరాజ్

మదనపల్లె సిటీ : విద్యార్థులు ఇష్టపడి చదవాలని టు టౌన్ సీఐ యువరాజ్ అన్నారు. సోమవారం స్థానిక రామారావుకాలనీలోని బాపూజీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ అబ్దుల్ కలాం స్ఫూర్తితో తరగతి గదిలోనే భవిష్యత్తు ఉంటుందని, పిల్లలు కలలు కనాలి ఆ కలలను సాకారం చేసుకోవడానికి అహర్నిశలు శ్రమించాలని కోరారు. విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. వేసవిలో విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలన్నా. ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లను సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం తాము చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తెస్తామని, పదిలో మంచి మార్కులు సాధిస్తామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రఘు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి చేయూత



మెగా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే చింతల

కలికిరి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి చేయూతనిస్తోందని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. కలికిరి పట్టణం ఎంపీపీ మెయిన్ స్కూల్ ఆవరణలో సోమవారం సాయంత్రం వెలుగు ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి చేయూత పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ పథకంలోనూ మహిళలకు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధిస్తే కుటుంబం అభివృద్ధి సాధిస్తుందన్న సదుద్దేశంతో మహిళలకు ప్రాధాన్యత కల్పించడం జరిగిందని, సీఎం లక్ష్యం మేరకు రాష్ట్రంలో మహిళలు ప్రగతిలో విజయం సాధించినట్లు వివరించారు. అనంతరం చేయూత పథకం మెగా చెక్కులను మహిళలకు అందజేశారు. అలాగే మండలంలోని మర్రికుంటపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామ సచివాలయానికి స్థలం విరాళం ఇచ్చిన దాత, విశ్రాంత ఉపాధ్యాయుడు రుద్రయ్యను సత్కరించి అభినందించారు. కార్యక్రమాలలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ కారపాకుల భాస్కర్‌నాయుడు, కలికిరి, కలకడ ఎంపీపీలు నూర్జహాన్, శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, కలకడ సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, రమేష్ కుమార్ రెడ్డి, జయరామచంద్రయ్య, రత్నశేఖర్‌రెడ్డి, శివాజీ, సర్పంచ్‌లు వెంకటరెడ్డి, అరుణబాబురెడ్డి, నాయకులు ఆఘామొహిద్దీన్, ఎస్టీడి హరి, హనీఫ్, రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఇంటి స్థలాలు మంజూరు చేయండి

నిమ్మనపల్లె : మండలంలోని దివ్యాంగులకు ఇంటి స్థలాలను మంజూరు చేసి కాలనీ ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారులను కోరారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయానికి చేరుకుని దివ్యాంగుల కాలనీ మంజూరుపై వినతి పత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ తపస్వినికి అందజేశారు. రెండేళ్ల క్రితమే రెవెన్యూ అధికారులకు దివ్యాంగుల కాలనీ మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చామని, నిమ్మల పల్లెలో స్థలం ఉందని కాలనీ తప్పకుండా మంజూరు చేస్తామని అప్పటి రెవిన్యూ అధికారులు హామీ ఇచ్చారని అయితే అది అమలు కాలేదన్నారు. అధికారులు స్పందించి దివ్యాంగులకు కాలనీ మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రెడ్డి నారాయణ, దివ్యాంగులు రవితేజ, రెడ్డి శేఖర్ వెంకటరమణ శివయ్య మంజునాథ్ వెంకట రమణారెడ్డి రాజన్న పాల్గొన్నారు.